

ఓదెల : ఇందుర్తిలో దాసరి ప్రశాంత్‌రెడ్డికి మంగళ హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ



సుల్తానాబాద్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# దాసరిని గెలిపిస్తే మరింత అభివృద్ధి

ఓదెల, అక్టోబర్ 16: ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డి, కేసీఆర్‌ను సీఎంగా గెలిస్తే రాష్ట్రంతో పాటు పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇందుర్తిలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి వివరించారు. మహిళలు ప్రశాంత్‌రెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, ఆర్‌బీఎస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, కావటి రాజుయాదవ్, ఆళ్ల రాజిరెడ్డి, సర్పంచ్ అంబాల సంధ్యారాణి-శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుట్ట రమాదేవి-శ్రీనివాస్, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, గట్టు మహేష్‌గౌడ్, కంకణాల మధుసూదన్‌రెడ్డి, బొద్దిరెడ్డి రాజిరెడ్డి, ముత్యాల పూర్ణచందర్‌రెడ్డి, రాసాల అశోక్, నాగపూరి మొగిలి, సరిత, శ్రీలత, ఐలమ్మ పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కొలనూర్‌లో ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు బండారి ఐలయ్యయాదవ్, ఢిల్లీ శంకర్, పాకాల సంపత్‌రెడ్డి, ఓదెల నరేందర్, మద్దెల శ్రీనివాస్, అంజిరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

**మల్లన్న ఆలయంలో పూజలు**

దాసరి ప్రశాంత్‌రెడ్డి ఓదెల మల్లికార్జుస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావాని వేడుకున్నారు. పెద్దపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, మల్లన్న ఆలయ డైరెక్టర్ కనికిరెడ్డి సతీష్, మద్దెల శ్రీనివాస్ ఉన్నారు.

**రాఘవాపూర్‌లో..**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 16: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్ కోరా రు. రాఘవాపూర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. సర్పంచ్ తంగెళ్ల జయప్రద సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ పెద్దపల్లి మండల అధ్య క్షుడు ఈదునూరి నర్సింగ్, గ్రామశాఖ అధ్యక్షులు అంతగిరి కొమురయ్య, ఎండీ చాంద్‌పాషా, నాయకులు డొంకెన రమేశ్, ఒడ్నాల శంకర్, కుమ్మరి భిక్షపతి, కల్లెపల్లి సతీష్, సదయ్య, రవి, పెద్దపల్లి మల్లయ్య, కనుకయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం**

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్16: ఆర్‌బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి సుద్దాలలో ప్రచారం చేశారు. రేగడిమద్దికుంట, అల్లీపూర్, గర్రెపల్లి, భూపతిపూర్, ఐతరాజ్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం న్విహించారు. ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ మహి పాల్‌రెడ్డి, నాయకులు కుమార్‌బాబు, వీరగోని రమేశ్‌గౌడ్, శ్రీనివాస్, పోచమల్లు, భూమేశ్‌కు మార్, మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, అక్టోబర్ 16 :పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వెంకట్రావ్‌పల్లిలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, సర్పంచ్ రేశవేని రాధ, ఎంపీటీసీలు పల్లె స్వరూప, తమ్మడవేని మల్లేశం, నాయకులు కంది చొక్కారెడ్డి, కొత్త రవీందర్, కొమ్మ సతీశ్, కొమ్మ మల్లేశం, దుగ్యాల వెంకట్రావ్‌పల్లి, మచ్చ యాదగిరి, తొగరు శ్రీనివాస్, పూరెల్లి గంగయ్య, మద్దెల స్వామి, గడ్డమీది శ్రీనివాస్, పాల్గొన్నారు.

**సుల్తానాబాద్‌లో..**

సుల్తానాబాద్, అక్టోబర్ 16 :పట్టణంలోని 14, 15 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇటీవల పూసాల గ్రామానికి చెందిన నల్ల పోచమల్లు మృతి చెందగా,బాధిత కుటుంబాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ పరామర్శించి ఓదార్చారు. కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, గొట్టం మహేశ్, వేగోళం రవీందర్, కనకభూషణం, వెయికండ్ల నరేందర్, సాజిద్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి, అక్టోబర్16: జూలపల్లి మండలంలోని చీమలపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గండి పోచయ్య , తొంటి శంకర్, తొంటి రాజు, తొంటి నరేశ్, గుంటి హరీశ్, గుంటి వీరేశం, చీమల వెంకయ్య, గంటి బీరయ్య, దాసగుండు సదయ్య, టీ రమేశ్. టీ చందు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు.



పెద్దపల్లి రూరల్ : వృద్ధులకు అవగాహన కల్పిస్తున్న నాయకులు



సుల్తానాబాద్ రూరల్ :ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

## రోడ్డ భద్రతా నియమాలు పాటించాలి

- **జిల్లా రవాణా అధికారి పీ రంగారావు**

పెద్దపల్లి, అక్టోబర్ 16: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా రవాణా అధికారి పీ రంగారావు సూచించారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థులు పలు వాహనాల ద్వారా తమ గ్రామాల్లోకి వెళ్లే క్రమంలో, ప్రజలు పండుగ అవసరాల నిమిత్తం షాపింగ్ చేసేందుకు అధిక సంఖ్యలో పట్టణాలకు వస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ పెరిగే అవకాశముందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడుపరాదని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదన్నారు.

## ఆటో యూనియన్ ఔదార్యం

జూలపల్లి, అక్టోబర్ 16 : జూలపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ నెరువట్ల ప్రణయ్ (23) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో తోటి ఆటో డ్రైవర్లు సోమవారం బాధిత కుటుంబానికి తమవంతుగా రూ.10 వేలు అందజేసి మనోధైర్యం నింపారు. ఇక్కడ ఆటో యూనియన్ గ్రామాధ్యక్షుడు ఒల్లాజి మహేందర్, కోశాధికారి నెరువట్ల మహేందర్, ఉపాధ్యక్షుడు అసద్, నాయకులు తాజొద్దీన్, ఒల్లాజి రామచంద్రం, పూదరి వెంకటరమణ, రమేశ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్థికసాయం**

కాల్వశ్రీరాంపూర్: అక్టోబర్16: మండలంలోని పెద్దరాత్‌పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుంట దీపక్ కుమారుడు సాత్విక్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వాయుపుత్ర ఆటో యూనియన్ సభ్యులు సోమవారం బాధిత కుటుంబానికి రూ. 7వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో బతుకమ్మ వేడుకలు

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 16 : పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. లెక్చరర్లు,విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. కళాశాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి ఆడిపాడారు. ప్రిన్సిపాల్ పీ మైత్రేయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డీ నరహరి, అధ్యాపకులు సంతోష్‌రెడ్డి, అశోక్, రామకృష్ణ, సంపత్, కుమారస్వామి, రమాదేవి,అశ్విని, శ్రీలత, పుష్పలత, స్వరూప, దీప పాల్గొన్నారు.

**గాయత్రీలో..**

పెద్దపల్లి గాయత్రి విద్యాసంస్థల్లో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్- కరస్పాండెంట్ రజనీదేవి హాజరై బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

**అల్ఫోర్స్‌లో వైభవంగా వేడుకలు**

సుల్తానాబాద్, అక్టోబర్ 16 : సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి పండుగల విశిష్టతను వివరించారు. ముందుగా దుర్గామాత కు పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం చేసిన రావణాసురుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థులు, మహిళలు బతుకమ్మలను ఒకచోట పెట్టి ఆడిపాడారు.

**శ్రీవాణీ కళాశాలలో ..**

స్థానిక శ్రీవాణీ డిగ్రీ, జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, ప్రిన్సిపాల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.




సుల్తానాబాద్ : అల్ఫోర్స్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

## కొత్త కెనాల్ నిర్మాణానికి సహకరిస్తాం

- **ప్రజాభిప్రాయ సేకరణలో పత్తిపాక,మల్లాపూర్ రైతుల హామీ**
- **కాలువ నిర్మాణం పూర్తయితే 3వేల ఎకరాలకు సాగునీరు**

ధర్మారం,అక్టోబర్ 16: వరద కాలువకు అనుబంధంగా ఎస్సారెస్పీ కాకతీయ కాలువ రేవెల్లి శివారు నుంచి నూతనంగా నిర్మించే కొత్త పంట కాలువ నిర్మాణానికి సహకరిస్తామని పత్తిపాక, మల్లాపూర్ గ్రామాల రైతులు అధికారులకు హామీ ఇచ్చారు. కొత్త కాలువ నిర్మాణంపై రామగుండం పర్యావరణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భిక్షపతి ఆధ్వర్యంలో పత్తిపాక జీపీ ఆవరణలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఆర్డీవో మధుమోహన్, నీటిపారుదల శాఖ వేములవాడ డివిజన్ ఈఈ సంతు ప్రకాష్‌రావు, డీఈఈలు ఎం .శ్రీనివాస్,ఎండీ రఫీ హాజరయ్యారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం మోతె వరద కాలువకు అనుబంధంగా తిరుమలాపూర్ నుంచి ఎస్సారెస్పీ కాకతీయ కాలువ మీదుగా అక్విడక్టు నిర్మించి చొప్పదండి మండలం కుర్మపల్లి మీదుగా ధర్మారం మండలం మల్లాపూర్, పత్తిపాక వరకు సుమారు 8.11 కిలోమీటర్లు కాలువ నిర్మిస్తామని అధికారులు తెలిపారు. ఈ రెండు గ్రామాల్లోని 3వేల ఎకరాలకు 49 క్యూసెక్కుల నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించామని వివరించారు. కాలువ నిర్మాణానికి కేవలం 30 ఎకరాల భూసేకరణ మాత్ర మే అవసరం ఉంటుందని అధికారులు వివరించారు. ఇందుకు మల్లాపూర్, పత్తిపాక గ్రామాల రైతులు సహకరిస్తామని రైతులు హామీ ఇచ్చారు. అందరి అభిప్రాయాలు పరిగణలోనికి తీసుకుంటామని అధికారులు తెలిపారు. రైతుల ఏకాభిప్రాయంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సుజాత, రైతులు పాల్గొన్నారు.

## నియామకం

ధర్మారం,అక్టోబర్16: బీఆర్ఎస్ పత్తిపాక గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సింగిల్ విండో డైరెక్టర్ మెన్నేని వెంకటేశ్వర్‌రావు నియమితులయ్యారు. మేరకు వెంకటేశ్వర్ రావును నియమిస్తూ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలు జారీ చేసినట్లు పార్టి మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు మంత్రి ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.